ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 18:

భారతదేశంలో సనాతన ధర్మం పకృతితో ముడిపడి కలగోల్పుగా జీవనానికి పకృతి మాత నుండి ఆయురారోగ్యాలను పొందడానికి నిరంతరం కలిసి జీవనం కొనసాగిస్తున్న వైనం లక్షల సంవత్సరాల నుండి కొనసాగుతున్నదని వేదాలు మనకు తెలుపుతున్నాయి. ఆదిమానవుని జీవితం అడవిలోనే ప్రారంభమైన నూతన మానవుడు కొత్త పోకడలతో పట్టణాలు కొత్త అభిరుచులను ఏర్పరచుకొని అడవులకు దూరంగా నివసిస్తున్న నిరంతరం మాత్రం మానవుడు పకృతితోనే అవసరం ఉంది జీవించడం తప్పనిసరి అని నిరూపించడానికి మన సనాతన వైజ్ఞానికులు రుషి జ్ఞానులు ఒక ఆయుర్వేదిక ఆవిష్కరణ ద్వారానే అందరిని చెట్లనుండి వచ్చే దాతువుల రసాన్ని ఆ పదార్థాలను తినిపించే కార్యక్రమాన్ని పండుగలుగా పండుగలలో తప్పనిసరిగా వాడుకునే పద్ధతిని ఏర్పాటు చేశారు మానవునికి వృక్షానికి అవినీభావ సంబంధం ఉండడమే కాకుండా వాటిని వాడుకొని తినకుండా జీవించలేడు రాజులు రాజ్యాలు చక్రవర్తులు తమ పరిపాలన అనంతరం తపోవనం ఏర్పాటు చేసుకొని అడవుల్లోకి వెళ్లి ఆశ్రమాలు

మిగతా 6లో...









- కొత్త చిగురు నూతన రాగాలు వసంత మనోహరం- విశ్వంలోయుగాది రోజు సమంతర కాలం
- పురాణాల్లో శ్రీరాముని విజయం పట్టాభిషేకం- ఉల్లాసభరితక కాలానికి ఉగాది ఆగమనం - తెలుగు వారికి నూతన సంవత్సరం పచ్చని పంటలతో సస్యశ్యామలం

## లారీల్లోనే 'గో' ఘోష మూగజీవాల మృత్యువాత



- అక్రమ 'గో' రవాణా, అడ్డుకున్న హిందూ ధార్మిక సంఘాలు
- వందకు పైగా తరలింపు.. ఊపిరాడక కొన్ని గోవులు మృత్యువాత

మిగతా 4లో...

నిబంధనలకు పాతర వేస్తూ.. మూగజీవాలను యమపురికి పంపిస్తున్న అక్రమ రవాణా దందాను మెదక్ జిల్లా నర్సాపూర్ కేంద్రంగా ధార్మిక సంఘాల ప్రతినిధులు ఛేదించారు. తూప్రాన్ వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న మూడు లారీలను చాకచక్యంగా అడ్డుకుని, అక్రమార్కుల గుట్టురట్టు చేశారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో గోరక్షణ, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద నిఘా ఏర్పాటు చేశారు. తూప్రాన్ మార్గం గుండా వస్తున్న మూడు లారీలను ఆపేందుకు ప్రయత్నించగా.. డ్రైవర్లు తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో లారీల అద్దాలు ధ్వంసం చేసి, పారిపోతున్న డ్రైవర్లను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు.

## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు-

మెదక్ లో ఘనంగా ఇఫ్తార్ విందు

5 లో..



# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి

**జహీరాబాద్ మార్చి 18(ప్రజా జ్యోతి న్యూస్):** నియోజకవర్గ మండలంలోని హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభానికి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి



ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రాక పోకలు కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను రద్దు చేసేందుకు కుట్రచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-విద్యార్థుల స్కాలర్షిప్ పైసలు ఉచిత పథకాలకు మళ్లింపు**

**-వంత పాడుతున్న విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

**-కొత్తదనం పేరుతో విద్యార్థులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం**

**-ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్, వట్పల్లి మండల కన్వీనర్ సాయి క్రిష్ణ**

**అందోలు, మార్చి18, (ప్రజా జ్యోతి):** ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ రద్దు చేసి, ఆ డబ్బులను ఉచిత పథకాలకు మళ్ళించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఎబివిపి సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్ సాయి క్రిష్ణ ఆరోపించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ల అంశంపై వట్టిపల్లి మండల కేంద్రంలో ఎబివిపి ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి క్రిష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నియమించినవిద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆకునూరు మురళి ఆధ్వర్యంలో విద్యా కమిషన్ వేయడంపై ఏబీవీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందన్నారు. ఆకునూరి మురళి ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ద్వంద్వ విధానం అవలంభిస్తున్నారని, లొంగిపోయిన మావోయిస్టులను పిలిచి ప్రోత్సహిస్తున్నారని, అర్బన్ నక్సలైట్ భావజాలమున్నవారిని కమిటీలు, కమిషన్లలో స్థానం కల్పిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ను గెలిపించాలని తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర చేసిన ఆకునూరు మురళిని విద్యా కమిషన్ కు చైర్మన్ గా ఎలా నియమిస్తారన్నారు. ఏ పార్టీకి సంబంధం లేని తటస్థంగా ఉన్న వ్యక్తులను విద్యా కమిషన్ కు చైర్మన్ గా నియమించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన ఆకునూరు మురళిని విద్యా కమిషన్ చైర్మన్ పదవి నుండి తొలగించాలన్నారు. విద్యా కమిషన్ లో విద్యావేత్తలు ఉండాలి కానీ కాంగ్రెస్ కార్యకర్తలు ఉండకూడదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు విద్యా కమిషన్ లో ఉంటే ఇలాంటి రిపోర్టులే వస్తాయన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, విద్యాశాఖకు దిక్కులేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీరు విద్యావ్యవస్థను నీరుగార్చే లా ఉందని అన్నారు. విద్యా కమిషన్ లో అసలు విద్యావేత్తలు ఉన్నారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఓ అర్బన్



నక్సలైట్, ఇలాంటి వారి ఆధ్వర్యంలో కమిషన్ వేసి ప్రభుత్వం ఏం సాధిస్తుందన్నారు దుయ్యబట్టారు. స్కూళ్లలో కనీసం చాక్ పీసులకుపైసల్లేవు.. స్కావెంజర్లు లేరు,పిల్లలకు కనీసం త్రాగునీరు కూడా ప్రభుత్వం అందించడం లేదని, సమస్యల సుడిగుండంలో విద్యా నిలయాలు వెలవెల బోతున్నాయని అన్నారు. ఉన్న సమస్యలకు పరిష్కారం చూపకుండా.. టీచర్ల జీతాలు తగ్గించాలని, స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రద్దు చేయాలని సిఫారసు చేయడం సిగ్గుచేటన్నారు. ఎవరినీ సంప్రదించకుండా ఏసీ గదుల్లో కూర్చుని రాసిన నివేదికను తీసుకెళ్లి చెత్తబుట్టలో వేయాలన్నారు. పదో తరగతి పాస్ మార్కులను 35 నుంచి 45కు పెంచాలన్న కమిషన్ సిఫారసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాస్ మార్కులు పెంచి, స్కాలర్షిప్ రియింబర్స్మెంట్ రద్దుచేసి పేదవాళ్లను చదువుకు దూరం చేయాలని కుట్ర పన్నుతున్నారన్నారని మండిపడ్డారు. ప్రభుత్వ బడుల్లో చదివేదంతా పేద విద్యార్థులే నని, పాస్ మార్కులు పెంచితే వాళ్ళు స్కూల్ స్థాయిలోనే చదువు మానేసే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులను ఉద్యోగులను టీచర్లను అవమానించేలా ఉన్న ఈ నివేదికను పక్కనపెట్టాలని, లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, ముక్తాని, సాయి కృష్ణ, కార్తీక్ ఉత్తర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల హాస్టల్ ఘటనలో కఠిన శిక్ష నిందితులకు 3 ఏళ్ల జైలు



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 18:** తూప్రాన్ గురుకుల హాస్టల్లో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు నిందితులకు కోర్టు గట్టి శిక్ష విధించింది.వాచ్మెన్ పిట్ల స్వామి,అటెండర్ బ్యాగారి శ్రీకాంతఇద్దరికీ 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు,చెరో రూ.1 లక్ష జరిమానా (మొత్తం రూ.2 లక్షలు) విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.ఏం జరిగింది.విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన, భుజాలపై చేతులు వేయడం, వారు బట్టలు మార్చుకునే సమయంలో రహస్యంగా గమనించడం వంటి ఘోర చర్యలు వెలుగులోకి వచ్చాయి.పోలీసుల దర్యాప్తుఈ ఘటనపై కేసు నమోదు చేసి, పూర్తి సాక్ష్యాలను సేకరించి, కోర్టులో బలమైన ఆధారాలతో పోలీసులు కేసును ముందుకు నడిపారు.కోర్టు తీర్పు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్థ వాదనలు, పక్కా సాక్ష్యాల ఆధారంగా న్యాయస్థానం కఠినంగా స్పందించి శిక్ష విధించింది.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉగాది ప్రత్యేక ఆకర్షణ

# గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహణ

**కల్హేర్. 18.మార్చి. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మారుమూల ప్రాంతమైన ఉగాది ఉత్సవాల్లో ఖ ా గ ం గా నా రా య ‌ణ ఖే డ్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహిస్తుంటారు. వారం రోజులపాటు సిర్గాపూర్, పోచాపూర్, మార్డి, బీబీపేట్, మంగల్ పేట్, సుల్తానాబాద్ గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు వస్తుంటారు.. మార్డి. బిబిపేట ప్రాంతంలో ప్రత్యేకంగా ఉంటాయి.



# పేట యువతి హీనా మాధురి కి బంగారు పతకం

## కే లో ఇండియా ఊషూ క్రీడలో ప్రథమ స్థానం

**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 18:** రామాయంపేట పట్టణానికి చెందిన జమాల్పూర్ హీనా మాధురి 75 కేజీల విభాగంలో ఊసు క్రీడలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకానికైవశం చేసుకున్నది నిర్మల్ జిల్లా బైంసాలో జరిగిన కే లో ఇండియా పోటీలలో ఆమె ఈ గౌరవాన్ని సాధించింది .ఆమె ప్రతిభ పట్ల ఊసు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచయ్య మరియు ఓవర్ అంతర్జాతీయ కోచ్ కృష్ణ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లితండ్రులు సుశీల కిషన్ తనను ప్రోత్సహించి ముందుకు నడిపారని వారి యొక్క కృషివలనే తాను ఈ స్థానాన్ని సాధించానని అలాగే కోర్టులకు మరియు సంఘం సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు .గోల్డ్ మెడల్ సాధించిన హీనా మాధవిని రామాయంపేట ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారు. యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ హీనామాధునికి బంగారు పతకం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# రంజాన్ తోఫా పంపిణీ

**ముందస్తుగా ఉగాది, రంజాన్ పండగ శుభాకాంక్షలు**

**సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటుమియా**

**పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్**

**ప్రజా జ్యోతి రేగోడ్ (మార్చ్ 18):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం రేగోడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ మెంబర్ మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్,మాజీ కో ఆప్షన్ చోటు మియా మాట్లాడుతూ మైనార్టీ కుటుంబాలకు తోఫా కిట్లు అందజేశామని. మైనార్టీ సోదరులు, సోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ప్రతి కుటుంబానికి శాంతి, సంతోషం, సమృద్ధి తీసుకురావాలని, అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శ్రీ పరాభ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దత్త రెడ్డి,మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దుద్యాల మల్లికార్జున్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, శివాజీ పాటిల్ ,మైనార్టీ సదర్ ఖాజీ హమీదొద్దీన్, నాయకులు వెన్నెల రాజు, మంద విట్టల్ ,అక్బర్, అఖిల్, మతీన్, నారాయణ తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## తై బజార్ వేలం రూ.7 లక్షల 11 వేల





కొడిపల్లి ప్రజాజ్యోతి, మార్చి 18:కొడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ బహిరంగ వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామస్తులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో తై బజార్ ద్వారా గ్రామపంచాయతీకి రూ.6 లక్షల ఆదాయం వచ్చిన నేపథ్యంలో, ఈసారి ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంతో 10 శాతం పెంపుతో వేలం ప్రారంభించారు. ప్రారంభం నుంచే ఉత్కంఠభరితంగా సాగిన ఈ వేలంలో మొత్తం పదిమంది పాల్గొని పోటీ పడ్డారు. ప్రతి దశలో పోటీ తీవ్రత పెరుగుతూ, చివరికి వేలం అత్యధిక స్థాయికి చేరింది.అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలో చివరికి రాజం కుమార్ రూ.7 లక్షల 11 వేల రూపాయలకు తై బజార్ దక్కించుకున్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ వేలం ద్వారా గ్రామపంచాయతీకి గత సంవత్సరం కంటే గణనీయమైన ఆదాయం పెరగడం విశేషంగా భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామారావు, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, దేవేందర్, రమేష్, రాజిరెడ్డి, మంగల్పల్లి సందీప్ కుమార్, ప్రశాంత్, మాధవి, మహేష్, లక్ష్మీ, శరత్ కుమార్, బొంతమ్మ, సంగప్ప, పంచాయతీ సెక్రటరీ వెంకటేశం పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు రమేష్ గౌడ్, నాగరాజు, రాగుల భూమయ్య, కౌడ శ్రీనివాస్ గుప్తా, సత్యనారాయణ గౌడ్, హరీష్, గొల్ల రమేష్ కారోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ

**ముందస్తుగా ఉగాది, రంజాన్ పండగ శుభాకాంక్షలు**

**సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటుమియా**

ప్రజా జ్యోతి రేగోడ్ (మార్చ్ 18): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం రేగోడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కో ఆప్షన్ చోటు మియా మాట్లాడుతూ మైనార్టీ కుటుంబాలకు తోఫా కిట్లు అందజేశామని. మైనార్టీ సోదరులు, సోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ప్రతి కుటుంబానికి శాంతి, సంతోషం, సమృద్ధి తీసుకురావాలని, అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శ్రీ పరాభ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దుద్యాల మల్లికార్జున్, ఏఎంసి డైరెక్టర్లు ఫాజిల్, శ్రీధర్ గుప్తా, మైనార్టీ సదర్ ఖాజీ హమీదొద్దీన్, నాయకులు వెన్నెల రాజు, అక్బర్, అఖిల్, మతీన్, గరీబ్, చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్‌కు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్అందించనున్నది

**-ఈ సమావేశాల్లోనే గిగ్ వర్కర్ల బిల్లుడ్రాఫ్ట్ బిల్లుకు ఇప్పటికే కేబినెట్ ఆమోదం**

**-సంక్షేమ పథకాలు, రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక పోర్టల్, యాప్**

**-మే నెల నుంచి పూర్తి స్థాయిలో చట్టం అమలు**





కల్వ ర్. 18.మార్చి.(ప్రజా జ్యోతి.): రాష్ట్ర రాజధాని హైదరాబాద్, వెలుగు:రాష్ట్రంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్ల (క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్ తదితరులు) జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. వారి సామాజిక భద్రత, సంక్షేమమే లక్ష్యంగా తెస్తున్న 'తెలంగాణ ప్లాట్‌ఫామ్- ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు-2025'కు ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఈ ముసాయిదా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఆ తరువాత వచ్చే మే డే లోపు రూల్స్ రాసుకుని అప్పటి నుంచి ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకురావాలని కృతనిశ్చయంతో ఉంది.దేశంలోనే తొలిసారిగా ఇంత సమగ్రమైన గిగ్ వర్కర్ల చట్టం తెస్తున్న రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించబోతోంది. ఈ చట్టం ద్వారా అసంఘటిత రంగానికి చెందిన సుమారు 3 లక్షల నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లను ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత, బీమా, ఆరోగ్య పథకాలను అందించనుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన 'సామాజిక భద్రత కోడ్-2020' ముసాయిదా నిబంధనలకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లులో కొన్ని మార్పులు కూడా చేసి తుది బిల్లును అసెంబ్లీలో పెట్టనుంది.స్మార్ట్ యాప్‌తో భద్రత!గిగ్ వర్కర్లందరినీ వ్యవస్థీకృత పరిధిలోకి తెచ్చేందుకు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో బిగ్ వర్కర్లకు అన్ని రకాల ఆదుకుంటామని వారి యొక్క కష్టాన్ని వృధా కాకుండా అన్ని రకాల సమస్యలను దీవించ తప్పకుండా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది వారికి సాయం చేయడానికి ముందుకు అడుగులు వేస్తుంది. ప్రతి ఒక్క కార్మికునికి సహాయ సహకారాలు అందించడానికి ఒక ఆపద బాంధవుడు అభయ హస్తం అందించడంలో తెలంగాణ రాష్ట్రం ముందుంటుంది.




# మెరుగైన సౌకర్యాలు హక్కుల సాధనకు సిఐటియు కట్టుబడి ఉంది

**- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు అశేషంగా హాజరైన కార్మికులు**

**- మహీంద్రా ట్రాక్టర్స్ లో కనివిని ఎరగని రీతిలో చారిత్రాత్మక వేతనం ఒప్పందం చేస్తాం**

**-20న జరిగే ఎన్నికల్లో సీఐటీయూ ను గెలిపించండి- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**






జహీరాబాద్, మార్చ్ 18(ప్రజా జ్యోతి న్యూస్): కార్మికులను కొంతమంది కొన్ని యూనియన్ల నాయకులు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని కార్మికుల హక్కులకు కట్టుబడ కుండా కార్మికుల సమస్యల పై ఏనాడు మాట్లాడని నాయకులు మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ కార్మికులను మోసం చేయడానికి బయలు దేరారని వాళ్లే బిఆర్ టియూ నాయకులు అని వారిని 20న జరిగే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలనీ, సీఐటీయూ ను గెలిపించాలని, సిఐటియు ఆధ్వర్యంలో చారిత్రాత్మకమైన కనివిని ఎరుగని రీతిలో వేతన ఒప్పందం చేయడం జరుగుతుందని మెరుగైన సౌకర్యాలు ఉద్యోగ భద్రత హక్కుల సాధనకు సిఐటియు కట్టుబడి ఉంటుందని ఈ హామీ లను తప్పకుండా సిఐటియు అమలు చేస్తుందని సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు అన్నారు. బుధవారం మహీంద్రా ట్రాక్టర్స్ ఎన్నికల సీఐటీయూ గేట్ మీటింగ్ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ సిఐటియు నిరంతరం కార్మికుల కోసం ఉంటుందని, సిఐటియు కార్మికుల పక్షాన నిలబడడమే కాకుండా మెరుగైన చారిత్రాత్మక ఒప్పందాలు చేసిన ఘనత సిఐటియుకే దక్కుతుందని మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్ లో కూడా 20న జరిగే ఎన్నికల్లో సిఐటియును గెలిపించడం ద్వారా కనివిని ఎరుగని రీతిలో వేతన ఒప్పందం చేయడం జరుగుతుందని కార్మికులు గమనించి గెలిపించాలని కోరారు. కార్మిక వర్గాన్ని మోసం చేయడానికి కల్లిబల్లి మాటలతో బిఆర్టియు మోసం చేయాలని చూస్తుందని బిఆర్టియును ఓడించాలని పిలుపునిచ్చారు, సిఐటియు చేసిన అగ్రిమెంట్ సిఐటియుని బీట్ చేస్తుంది తప్ప ఇంకెవరూ చేయలేరని ఇదే మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్‌లో సిఐటియు చేసిన అగ్రిమెంట్ ఈ రోజుకు శిరోధారియంగా ఉందని మహేంద్ర చరిత్రలో ఎక్కడలేని విధంగా అగ్రిమెంట్లు, సౌకర్యాలు కల్పించిన ఘనత, చేసిన చరిత్ర కూడా సిఐటియుదే అని, కార్మికులు ఆ రకంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. గేట్ మీటింగ్ అనంతరం కార్మికులు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేస్తూ సిఐటియు ను గెలిపించుకుంటామని కేరింతలతో హర్షద్వానా లతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగా రెడ్డి, మాణిక్యం సిఐటియు, సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, వివిధ యూనియన్ల నాయకులు సి హెచ్ నరేష్ రాజిరెడ్డి నరసయ్య సందీప్ రెడ్డి రాజు నారాయణ మహేశ్వర్ గణేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

## - అదనపు కలెక్టర్ నగేష్







**కౌడిపల్లి (ప్రజా జ్యోతి మార్చి 18 :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు. బుధవారం కౌడిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, తగిన వెలుతురు, ఫ్యాన్లు, పరిశు భ్రమైన మూత్రశాలలు, అత్యవసర పరిస్థితులకు మందులు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించడం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విచారించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ ఆర్ ఐ విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లారీల్లోనే 'గో' ఘోష మూగజీవాల మృత్యువాత

**- అక్రమ 'గో' రవాణా, అడ్డుకున్న హిందూ ధార్మిక సంఘాలు**

**- వందకు పైగా తరలింపు.. ఊపిరాడక కొన్ని గోవులు మృత్యువాత**





నిబంధనలకు పాతర వేస్తూ.. మూగజీవాలను యమపురికి పంపిస్తున్న అక్రమ రవాణా దందాను మెదక్ జిల్లా నర్సాపూర్ కేంద్రంగా ధార్మిక సంఘాల ప్రతినిధులు ఛేదించారు. తూప్రాన్ వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న మూడు లారీలను చాకచక్యంగా అడ్డుకుని, అక్రమార్కుల గుట్టురట్టు చేశారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో గోరక్షణ, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద నిఘా ఏర్పాటు చేశారు. తూప్రాన్ మార్గం గుండా వస్తున్న మూడు లారీలను ఆపేందుకు ప్రయత్నించగా.. డ్రైవర్లు తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో లారీల అద్దాలు ధ్వంసం చేసి, పారిపోతున్న డ్రైవర్లను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. పోలీసులు లారీలను స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానానికి తరలించి పరిశీలించగా హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. కనీసం నిలబడేందుకు కూడా వీలు లేకుండా సుమారు 100కు పైగా ఆవులను ఒకదానిపై ఒకటి ఉండేలా లారీల్లో కుక్కారు. ఈ క్రమంలో ఊపిరి ఆడక కొన్ని గోవులు లారీలోనే ప్రాణాలు విడిచాయి. చనిపోయిన మూగజీవాలను చూసి స్థానికులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. గోవులను అక్రమంగా తరలిస్తున్న నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.



# రత్నాపూర్ హైస్కూల్‌లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**- రామకృష్ణ మఠం సేవలకు గ్రామస్తుల కృతజ్ఞతలు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 18:** శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రామకృష్ణ మఠం స్వామీజీ, సభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్లీపూర్, కొత్తపేట్, సీతారాం తండా ప్రాంతాల నుండి ఎంతో దూరం నడుచుకుంటూ చదువుకోవడానికి వచ్చే విద్యార్థుల కోసం రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. గ్రామ సర్పంచ్ కందేగారి ఆంజనేయులు మాట్లాడుతూ, రామకృష్ణ మఠం సంస్థ గ్రామ అభివృద్ధికి చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని, ప్రతి సారి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ యువకులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొత్తపేటలో ఎల్లమ్మ జాతర ముగింపు వేడుకలు

**-అమ్మవారిని దర్శించుకున్న వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 18:** శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో ఎల్లమ్మ జాతర చివరి రోజు నాగవెల్లి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి హాజరై ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాగవెల్లి కార్యక్రమం సందర్భంగా సంప్రదాయ పూజలు, హోరతులు నిర్వహించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పులు, డోలు వాయిద్యాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని జాతరను మరింత రంజుగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జాతర విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ సారా శేఖర్ గౌడ్, భరత్ రెడ్డి, పాండరి గౌడ్, సత్య గౌడ్, శేఖర్ గౌడ్, రాజు గౌడ్, రాములు గౌడ్ గౌడ, సార మల్లా గౌడ్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు

**-మెదక్ డిసిహెచ్ఎస్ డాక్టర్ శివ్ దయాల్**

**మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి 18 :** ఆసుపత్రి కి విచ్చేసే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ ఆసుపత్రుల ప్రాంగణంలలో పారిశుధ్యం పరిశుభ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ డిసిహెచ్ఎస్ డాక్టర్ శివ్ దయాల్ ఆదేశించారు. జిల్లాలోని నర్సాపూర్ ఏరియా హాస్పిటల్, సిహెచ్‌సి తూప్రాన్, సిహెచ్‌సి రామాయంపేట్, సిహెచ్‌సి కౌడిపల్లి వంటి అన్ని యూనిట్లతో బుధవారం సమావేశం మెదక్ డిసిహెచ్ఎస్ డాక్టర్ శివ్ దయాల్ నిర్వహించారు. ఒపీ , ఐపీ డెలివరీలు, అత్యవసర పరిస్థితులు, ఆహారం, డయాలసిస్ మరియు పారిశుధ్యం మొదలైన వాటిపై వివరంగా సమీక్ష తీసుకున్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం మరియు నిర్వహణ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ - మన ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రపరచడం, అవసరమైన మరమ్మతులు, ఫైలను క్రమబద్ధీకరించడం, ఇన్వెంటరీని వేరు చేయడం మరియు స్క్రాప్ మెటీరియల్స్‌ను గుర్తించి వాటిని పారవేయడం. చేయాలన్నారు. మా టీవీవీపీ వైద్యులు - దంత, నేత్ర, స్త్రీల వ్యాధులు, శిశువైద్యులు పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో పిల్లలకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 39 పాఠశాలలకు వెళ్ళి, సుమారు 4952 మంది పిల్లలను పరీక్షించడం జరిగిందన్నారు. ఎన్ సీడీ (అంటువ్యాధులు కాని వ్యాధులు)-అధిక రక్తపోటు, మధుమేహం మొదలైన ఎన్ సీడీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మేము స్క్రీనింగ్ చేసి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.



# పకడ్బందీగా ఓటరు జాబితా

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 18 :** పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనం కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు తహసిల్దారులు అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత గంజాయి బారిన పడొద్దు

**యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా**

**డ్రగ్స్ గంజాయి మహమ్మర్ని అరికడదాం**

**జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ గోపాల్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 18:**

యువతపై మద్యం, మాదక ద్రవ్యాల ప్రభావం అత్యంత ప్రమాదకరం, ఇది శారీరక, మానసిక, మరియు సామాజిక ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తుందని జిల్లా ఎక్సైజ్ టాస్క్ పోర్స్ సిఐ గోపాల్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మండలం లోని ముత్తయికోట గ్రామం లో డ్రగ్స్, గంజాయి పై ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సి ఐ గోపాల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వ్యసనంగా మారి, వ్యక్తిగత ఎదుగుదలను అడ్డుకుని, భవిష్యత్తును నాశనం చేస్తూ, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుందన్నారు .యువతపై మద్యం, మాదక ద్రవ్యాలతో శారీరక ఆరోగ్య సమస్యలు కాలేయ వ్యాధులు, క్యాన్సర్, గుండె సమస్యలు, మరియు మెదడు పనితీరు మందగించడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయన్నారు .మానసిక ఆరోగ్యం ఆందోళన, నిరాశ, జ్ఞాపకశక్తి తగ్గడం, మరియు నిర్ణయం తీసుకునే సామర్థ్యం కోల్పోవడం వంటి మానసిక సమస్యలు వస్తాయన్నారు.సామాజిక మరియు విద్యాపరమైన ప్రభావం చదువులో వెనుకబడటం, ఉద్యోగాలు కోల్పోవడం, మరియు నేర ప్రవృత్తి పెరగడం వంటి పరిణామాలు సంభవిస్తాయన్నారు .మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించే ప్రమాదముందని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు.క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే, ఇంకొంత మంది జీవచ్ఛవాల్లా కాలం గడుపుతున్నారని అన్నారు.అవగాహనా లో యువకులు, ప్రజలు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులకు ప్రత్యేక ఇన్సెంటివ్ ఎలా ఇస్తున్నారో

**- అలాంటి సౌకర్యాన్ని' నారాయణఖేడ్ నియోజకవర్గం. ఉద్యోగులందరికీ వర్తింప చేయాలి**

**- డాక్టర్ పి సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్**



**కల్హే ర్. 18. మార్చి ప్రజా జ్యోతిః** శాసనసభ్యులు పి సంజీవరెడ్డి శాసనసభ మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఉపాధ్యా యులు వేరే ప్రాంతాలకు డిప్యూటేషన్వే యించుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో మాదిరిగా వెనకబడ్డ నారాయణఖేడ్ నియోజకవర్గంలో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యా యులకు ప్రత్యేక ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరారు. అలాగే నీటి కొరత వేసవి కాలంలో ఎక్కువ ఉంటుందని కావున సింగూర్ ప్రాజెక్టులో కేవలం ఎనిమిది టిఎంసిల నీరే ఉన్నాయని ప్రత్యేకంగా నారాయణఖేడ్ వెనుక పడిన ప్రాంతం కొండల్లో ఎత్తులు ఉన్నాయని నీటి యొక్క సౌకర్యం చాలా తక్కువ ఉంటుందని కావున నీటి ఎద్దడి నివారణ కొరకు సింగూర్ ప్రాజెక్ట్ నీటిని వాడుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా విన్నవించుకున్నారు. నారాయణఖేడ్ వెనుకబడిన ప్రాంతంలో నీటి సౌకర్యం చాలా తక్కువగా ఉంటుంది భూగర్భ జలాలు కూడా అడుగుంటాయి కాబట్టి సింగూర్ జలాశయం నుంచి నీటిని విడుదల కొరకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు-మెదక్ లో ఘనంగా ఇఫ్తార్ విందు**




**మెదక్ ( ప్రజాజ్యోతి ) మార్చి 18:** పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం బుధవారం మెదక్ పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్స్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సహకారం పెంపొందించే పవిత్రమైన కాలమని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనసును పవిత్రం చేసుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముస్లిం సోదరుల అభ్యున్నతికి విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించా లని పిలుపునిచ్చారు. రంజాన్ పండుగ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలు, వర్గాలు కలిసి జీవించే సంస్కృతికి నిలయమని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించా రు. ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధి సాధించడం, పేదలకు దానం చేయడం వంటి గొప్ప విలువలను రంజాన్ మాసం గుర్తు చేస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో ఆర్డిఓ రమాదేవి మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు తోడుపునూరి చంద్రపా ల్,గూడూరి కృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాదర్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు తోడుపునూరి శివ రామకృష్ణ, గంట సంపత్, శశాంక్, మన్సుర్,హరిత, నర్సింలు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్,మ్యాడం బాలకృష్ణ, గూడూరి ఆంజనేయులు సలీం,హాఫిజ్ మొల్సబ్,సమీ మంగ మోహన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, హంజద్, ముత్యంగౌడ్ ఉమర్,హమీద్ మహేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ , శంకర్ గౌడ్,నిఖిల్,ఖాలేక్, తాహెర్, రియాజ్, కొండా శ్రీను గుప్తా, బాలరాజ్, దిలీప్ ఏఎస్పి మహేందర్ డిఎస్పి ప్రసన్న కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.





# షడ్రుచుల సమ్మేళనమే ఉగాది

- కొత్త చిగురు నూతన రాగాలు వసంత మనోహరం- విశ్వంలోయుగాది రోజు సమంతర కాలం
- పురాణాల్లో శ్రీరాముని విజయం పట్టాభిషేకం- ఉల్లాసభరితక కాలానికి ఉగాది ఆగమనం
- తెలుగు వారికి నూతన సంవత్సరం పచ్చని పంటలతో సస్యశ్యామలం



**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 18:**
భారతదేశంలో సనాతన ధర్మం పకృతితో ముడిపడి కలగోల్పుగా జీవనానికి పకృతి మాత నుండి ఆయురారోగ్యాలను పొందడానికి నిరంతరం కలిసి జీవనం కొనసాగిస్తున్న వైనం లక్షల సంవత్సరాల నుండి కొనసాగుతున్నదని వేదాలు మనకు తెలుపుతున్నాయి. ఆదిమానవుని జీవితం అడవిలోనే ప్రారంభమైన నూతన మానవుడు కొత్త పోకడలతో పట్టణాలు కొత్త అభిరుచులను ఏర్పరచుకొని అడవులకు దూరంగా నివసిస్తున్న నిరంతరం మాత్రం మానవుడు పకృతితోనే అవసరం ఉంది జీవించడం తప్పనిసరి అని నిరూపించడానికి మన సనాతన వైజ్ఞానికులు రుషి జ్ఞానులు ఒక ఆయుర్వేదిక ఆవిష్కరణ ద్వారానే అందరిని చెట్లనుండి వచ్చే దాతువుల రసాన్ని ఆ పదార్థాలను తినిపించే కార్యక్రమాన్ని పండుగలుగా పండుగలలో తప్పనిసరిగా వాడుకునే పద్ధతిని ఏర్పాటు చేశారు మానవునికి వృక్షానికి అవినీభావ సంబంధం ఉండడమే కాకుండా వాటిని వాడుకొని తినకుండా జీవించలేడు రాజులు రాజ్యాలు చక్రవర్తులు తమ పరిపాలన అనంతరం తపోవనం ఏర్పాటు చేసుకొని అడవుల్లోకి వెళ్లి ఆశ్రమాలు నిర్మించుకొని పకృతి దొరికే కందమూలాలు పండ్లు వనస్పతి వేర్లు గుణగణాలను ఆయుర్వేదంగా మనకు అందించడం జరిగింది అందులో భాగంగానే మన పండుగలన్నీ ప్రతి పండుగకు ఒక చెట్టు కానీ ఒక మొక్క కానీ తప్పనిసరిగా పండుగ రోజు వాడకానికి నిర్ణయించడం జరుగుతుంది. వినాయక చవితికి 24 రకాల ఆకులతో మరి వివిధ రకాల ఆకుకూరలను మనం తినడం పకృతి తప్ప మనకు వేరే గత్యంతరం లేదు. జీవించడానికి అని నిరూపణ చేశారు ముఖ్యంగా ఉగాది అనేది విశ్వంలో ఒక ఈరోజు సమాంతర కాలం ఏర్పాటవుతుంది అందుకే ఈ రోజునుయుగాదిగా కొత్త కాలంగా కొత్త యుగంగా వేదాలు వర్ణించాయి. ప్రాచత్య పోకడలతో మనము సరిపోడం జనవరి ఏమాత్రం కూడా కొత్త కాలానికి నూతన ఆవిష్కరణకు పనికిరానిది ఏడాది మొత్తం మంచుతో ఏ చెట్టు ఆకు కానీ ఆరోగ్యంగా లేకపోవడమే కాకుండా కొత్త చిగురు రావడం కూడా జరగదు కానీ ఉగాది అంటేనే నూతన సంవత్సరమని నూతన యుగమని దానికి నిదర్శంగానే కొత్త చిగురు కోకిలమ్మ కొత్త రాగాలు వసంత రుతువు మనోహరంగా మనుషుల్లో ఆనంద అనుభూతులు కలగచేస్తాయి. అందుకే ఈ పండుగ రోజు మానవ జీవితంలో కలిగే ఆనంద మరియు కష్టనష్టాలకు గుర్తుగా తీపి వగరు పులుపు కారము ఉప్పు చేదు మిల్మితం చేసి పచ్చడిగా తినటం దానిని అద్భుతంగా భావించడం జరుగుతుంది. మామిడి కొమ్మలు వేప మండలు మన తోరణాలుగా మర్రి ఆకులు ఈరోజు భోజనం చేయడం పోలేలు పచ్చడి శనగపప్పు చారు మామిడి తొక్కు ఇలా విభిన్నంగా పచ్చడితో కలిపి తినడం ఈ పండుగ విశేషం మర్రి ఆకులలో మనలో ఉన్న స్లేశాన్ని నివారిస్తుంది. తెలుగు వారికి సూర్యగమనం ప్రకారం వేదాల్లో చెప్పినట్లుగా పంచాంగం ఏర్పాటు అవుతుంది దాని ప్రకారమే కాల నిర్ణయాలను బట్టి సామాన్య ప్రజలు రైతులు వ్యాపారులు ముందు ముందు వచ్చే ఒడిదుడుకులకు ఎలాంటి పరిష్కారాలు చేసుకోవాలని ముందుగానే ఊహించి పంచాంగాన్ని పటిస్తారు విశ్వంలో సమాంతర రోజుగా నిలిచే కొత్త ఉగాది యుగాది నిలిచింది పురాణాల్లో ఈ రోజే శ్రీరామచంద్రుడు రావణుని ఓడించి పట్టాభిషేకం చేసుకున్నాడని కూడా చెబుతారు. ప్రతి ఇంట్లో పచ్చని తోరణాలు పోలేలు తీపి వంటకాలు మామిడికాయ తో చేసిన పచ్చడి ఉగాది పచ్చడితో రామాయంపేట పట్టణంలో ఈరోజు ఊరు పెద్దలంతా గాంధీ విగ్రహం వద్ద అన్ని వర్గాల కులాల వారు పురోహితులను సన్మానించి పంచాంగం చెప్పించుకుంటారు .స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేకంగా పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.

# రౌజతుల్ బనాత్ మదర్సా ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణీ



**మరిపెడ,మార్చి18(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం శివారులో ఉన్నమదర్సా-యే-ఇస్లామియా రౌజతుల్ బనాత్ బాలికల అరబ్బీ మదర్సా ఆవరణలో బుధవారం రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద, వితంతు మరియు వికలాంగ ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులతో కూడిన తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మౌలానా సాదిక్,హాఫిజ్ సాజిద్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా కిట్లనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పర్వదినంలో అవసరమైన వారికి సహాయం చేయడం గొప్ప సేవ అని,ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్సా కమిటీ సదర్ సయ్యద్ సర్వర్ సాబ్,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్,సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, మదర్సా వ్యవస్థాపకులు షేక్ సత్తార్, మూడో వార్డు కౌన్సిలర్ పానుగోతు రాములు,నాలుగో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము,మాజీ వార్డ్ మెంబర్ గుండగాని వెంకన్న,బోడ రవి,గుంటి రవి,మైనార్టీ నాయకులు యాకుబ్ పాషా, జేఏసీ సలీం,అఫ్సర్,హాజీ మహబూబ్,షబ్బీర్,అబ్దుల్ రహమాన్, సాదీర్, గౌస్,అబ్దుల్ సబూర్,షఫీ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ యూత్ సెల్ అధ్యక్షుడిగా ఎండి.మోసిన్

## మైనార్టీల అభ్యున్నతే లక్ష్యం



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యూత్ సెల్ అధ్యక్షుడిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎండి మోసిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వై. ప్రభు మాట్లాడుతూ మైనార్టీల హక్కులు, అభివృద్ధి కోసం కృషి చేసే నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారనే నమ్మకంతో మోసిన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు.నూతన అధ్యక్షుడు ఎండి మోసిన్ మాట్లాడుతూ ముస్లిం సహా అన్ని మైనార్టీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతానని, యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి మైనార్టీల అభ్యున్నతికి పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు. సర్పంచ్ అనిల్. ఉప సర్పంచ్ ప్రవీణ్. సొసైటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి. మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్ . నరసింహారెడ్డి. పంచాయతీ వార్డు మెంబర్ లు ఫహీమ్,అస్గర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు. పార్టీ నాయకులు మోహన్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : గౌని ఐలయ్య

**బయ్యారం మార్చి 18 ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం మార్క్ఫెడ్ మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇప్పటికే మార్కెట్ కు వస్తున్న మొక్కజొన్నలను వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, తద్వారా మొక్కజొన్న రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. క్వింటాలకు 2400 రూపాయల చొప్పున మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ వేసవి పంటగా అత్యధిక రైతాంగం మొక్కజొన్న పంటను సాగు చేసి మొక్కలను మార్కెట్కు తీసుకుపోతే కొనుగోలు చేసే నాధుడు లేడని అన్నారు. క్వింటా మక్కలను 1600, 1700 చొప్పున వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని, దానితో రైతాంగానికి కనీస పెట్టుబడులు కూడా రావటం లేదని ఆయన అన్నారు. ఈరోజు బయ్యారం రామాలయం సెంటర్లో మొక్కజొన్నల కొనుగోలుకై న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి ఐలయ్య ప్రసంగిస్తూ ఇప్పటికే అమెరికా ఆదేశాల మేరకు ఎలాంటి సుంకాల విధింపు లేకుండా అమెరికా నుండి మొక్కజొన్నలను దిగుమతి చేసుకోవడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని, దాని వలన మార్కెట్లో మన దేశ మొక్కజొన్నలకు రేటు పడిపోయిందని ఆయన అన్నారు. విదేశీ దిగుమతులపై సుంకాలు విధించకపోతే జాతీయ ఉత్పత్తులు దెబ్బతింటాయని, ప్రధానంగా వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతిని రైతాంగం ఆత్మహత్యల బారిన పడతారని ఆయన అన్నారు. దేశంలోని రైతాంగం యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అవసరం లేని వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల అనుమతులను నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా రైతాంగం ఈరబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. కనుక జిల్లాలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో తక్షణమే మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటను కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీల వారీగా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మొక్కజొన్న పంటను తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత మార్క్ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన రైతాంగం కంటే వ్యాపారస్తులకే లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.